క్లుప్తంగా

పాఠశాలకు పుస్తకాల బహూకరణ

కారెంపూడి: స్థానిక మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్)కు పుస్తక మిత్ర ఎస్ఆర్ఐ గ్రూప్ 575 వివిధ రకాల పుస్తకాలను పాఠశాలకు బహూకరించారు. ఆ సంస్థ ప్రతినిధి బాలగురవయ్య పుస్తకాలను హెచ్ఎం పుల్లమ్మకు శనివారం అప్పగించారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పుస్తకాలను బహూకరించారని ఇవి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉన్నాయని, ఇలాంటి మంచి కార్యక్రమం చేసిన దాతలకు జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జి, బాలసాహితీవేత్త, ఆ పాఠశాల ఉపాధ్యాయుడు మాన్‌సింగ్‌నాయక్, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

మిరప పంటను పరిశీలించిన అగ్రికల్చరల్ రీసెర్చ్ బృందం

గురజాల : రైతులు నాణ్యమైన విత్తనాలు ఎన్నుకోవడంలో విఫలం చెందారు కాబట్టే అధిక దిగుబడి సాధించలేకపోవడానికి కారణమని ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ బృందం డాక్టర్ రచన రైతులకు సూచించారు. మండల పరిధిలోని బూదవాడ గ్రామంలో మిరప పంటలను శనివారం ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప పంటలో బొబ్బర తెగులు, నల్లి పురుగు రావాడానికి నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవడంలో రైతులు ఆలసత్వం అన్నారు. రైతులు పండించిన పంటలో ఆరోగ్యంగా ఉన్న కొన్ని మొక్కలను గుర్తించి వాటి నుంచి వచ్చిన కాయలను విత్తన శుద్ధి చేసి ఆ విత్తనాలనే పంట పొలాల్లో వాడితే మంచి దిగుబడి వస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కందస్, శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

జూదాలకు దూరంగా ఉండాలి

సీఐ ప్రభాకర్

గురజాల : కబడ్డీ, ఖోఖో వంటి సాంప్రదాయకమైన క్రీడలు ఆడుతూ యువత ఉండాలని జూదాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ప్రభాకర్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన శనివారం మాట్లాడతూ సంక్రాంత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోడి పందాలు, జూదాలు వంటి క్రీడలు ఆడినా, నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని సాంప్రదాయ బద్ధమైన ఆటలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే వె ంటనే సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అశోక్ బాబు, బి ఆనంత కృష్ణ తదితరులున్నారు.

వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్

మాచర్ల: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణంలో బంగ్లా గ్రౌండ్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మున్నా రామకృష్ణ, శివలు శనివారం తెలిపారు. టోర్నమెంట్‌ను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు టోర్నమెంట్‌లు ప్రారంభిస్తారన్నారు. మొదటి బహుమతిగా రూ. 30,116, రెండవ బహుమతిగా రూ. 15,116, తృతీయ బహుమతిగా రూ. 10,116లుగా నిర్ణయించినట్లు తెలిపారు. మ్యాచ్ 10 ఓవర్లకు నిర్వహిస్తామన్నారు. టీంకు 14 మంది ఆటగాళ్ళు మాత్రమే ఉండాలన్నారు. బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే నిర్వహిస్తారన్నారు. మరిన్ని వివరాలకు మున్నా రామకృష్ణ. : 8309283347, 9949585315కు సంప్రదించాలన్నారు.

సర్పంచుల సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అల్లాభక్షు

మాచవరం: సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాచవరం మండలం తురకపాలెం గ్రామ సర్పంచ్ షేక్ అల్లాభక్షు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని రాఘవయ్య పార్కు ఎంబీ విజ్ఞాన్ కేంద్రంలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా చిలకలపూడి పాపారావు, ఉపాధ్యక్షుడుగా షేక్ అల్లాభక్షును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అల్లాభక్షు మాట్లాడుతూ సర్పంచుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికకు సహకరించిన సర్పంచులకు, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

- ప్రభుత్వం చేసిన పనులు గడప గడపకు తీసుకెళ్లండి
- కన్వీనర్లు, వలంటీర్లు సమష్టిగా పనిచేయాలి
- 2024 జగనన్న గెలుపుకు సంధాన కర్తలు వలంటీర్లు
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : 2024లో జరిగే ఎన్నికల్లో జగనన్న గెలుపుకు సంధానకర్తలు వలంటీర్లు, కన్వీనర్లు.. గతంలో నాయకుల వెంట మీరంతా నడిచారు... రేపు మీ వెంట మేమంతా నడుస్తామని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పాలనాలో మార్పు రావాలన్నా ప్రజల ఆకాంక్షను సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చారని ఆయన అన్నారు. స్థానిక విజయబాస్కర కల్యాణ మండపంలో సచివాలయం కన్వీనర్లు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ...చంద్రబాబు హాయంలో హైదరాబాద్, అమరావతిలో ఉన్న సచివాలయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి గ్రామం నడిబొడ్డుకు సచివాలయాన్ని తీసుకువచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన యువతీ, యువకులకు ప్రతిభ పరీక్ష ద్వారా సచివాలయాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా లంచాలు తీసుకుని సంక్షేమ పథకాలు అందజేశారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనాలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా లంచాలు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు ఠంఛన్‌గా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను తీసేసి జన్మభూమి కమిటీలను తెచ్చామని బెదిరింపులకు దిగుతున్నారని, ఈ రోజు వలంటీర్ వ్యవస్థ బ్రహ్మండంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కాసు పేర్కొన్నారు. ఒకప్పుడు పంచాయతీ కార్యాలయాల్లోనే పింఛన్లు తీసుకునే పరిస్థితి ఉందని, నేను ఇప్పటి వరకు 25వేల పైగా ఇళ్లకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తిరిగితే వందకు వందశాతం వలంటీర్లు ఇంటింటికి వచ్చి పింఛన్ ఇవ్వటమే బాగుందని చెబుతున్నారని ఎమ్మెల్యే కాసు చెప్పారు. వలంటీర్, సచివాలయం కన్వీనర్ రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు చంద్రబాబు కమిటీల పాలనా కావాల...జగనన్న సచివాలయం, వలంటీర్ వ్యవస్థ పాలనా కావాలని అడిగితే మరో ప్రశ్నకు తావులేకుండా జగనన్న పాలనే కావాలని కోరుకుని 175 సీట్లకు ఒక్క సీటు కూడా తక్కువ కాకుండా 175 సీట్లు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యనించారు. ఏ కుటుంబానికి పథకాలు వర్తించలేదు అని గుర్తించి వారి సమస్యలు పరిష్కరించేందుకు కన్వీనర్లు, వలంటీర్లు సమర్థవంతంగా పని చేయాలని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

మనం రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం...

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తునప్పటికి ప్రతి పక్షాలతో పాటుగా కొన్ని మీడియాలు మనపై దుష్ప్రాచారం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో మనం రాక్షసులతో యుద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే కాసు అన్నారు. అన్ని రకాలుగా ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తారని, వలంటీర్, నాయకులు సమర్థంగా పనిచేసి తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాసు చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు భరత్, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ బ్రహ్మానాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, సొసైటి చైర్మన్ బత్తుల లింగారెడ్డి, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం వైఎస్సార్ సీపీ

గురజాల : పేదల ప్రభుత్వమే వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక చల్లగుండ్ల గార్డెన్స్‌లో శనివారం సాయంత్రం పట్టణ వార్డు, మరియు మండల సచివాలయాల కన్వీనర్లు , వలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే ఆలోచనతోనే ప్రభుత్వం లక్ష్యంగా పాలన అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి ఒక ఎత్తుగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఇప్పటివరకు చేసిన పొరబాటులను సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను గుర్తించి సత్వరమే సమస్యలను పరిష్కరించే విదంగా చూడాల్సిన బాధ్యత వలంటీర్లు, కన్వీనర్లపై ఉందన్నారు. అర్హులకు అన్యాయం చేయరాదన్నారు. గతంలో సంక్షేమ పథకం అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టు కాళ్లరిగేలా తిరిగారని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వలంటీర్లు, కన్వీనర్ల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకునే బాధ్యత తనదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్ పర్సన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా కాశీబాబు, ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాగులుమీరా, కావూరి అంజిబాబు,మహిళా విభాగం నాయకురాలు ఎం యశోద దుర్గా, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు సోలార్ లైట్స్ వితరణ



విజయపురిసౌత్: స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలకు 1984–86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం పలు వస్తువులను వితరణగా అందజేశారు. కళాశాలకు సోలార్‌లైట్స్, విద్యార్థుల వైద్య సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన మారుతి వాహనానికి 4 టైర్లు, సర్వీసింగ్ చార్జెస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చందు ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల పూర్వ విద్యార్థులు కళాశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రంగాచార్యులు, శరత్, వేణుగోపాల్, లింగేశ్వరావు, సుబ్బారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

పిడుగురాళ్ల: పట్టణంలో శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి హైస్కూలలో ఏర్పాటు చేసిన శాలివాహన చక్రవర్తి విగ్రహ ఆవిష్కరన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాలివాహన సంఘ పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మమేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరు కానున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శాలివాహన సంఘ పెద్దలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

పేదవర్గాల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



8వ వార్డులో లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మేలు చేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ఆ వర్గాలకు మేలు చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 8వ వార్డులోని కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు చేస్తూ నవరత్నాలను అమలు చేస్తూ మరిన్ని పథకాలతో ప్రజలకు చేరువగా ప్రభుత్వం ఉందన్నారు. అందులో భాగంగానే ఏ ఒక్కరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల నష్టపోకూడదనే ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. అందులో భాగంగా మాచర్ల నియోజక వర్గంలోని పట్టణంలో 4వ రోజు 8వార్డులో సొసైటీ, ఆర్‌కెపి కాలనీలో 157 గృహాలను సందర్శించి వారు పొందిన లబ్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావుతో పాటు, కౌన్సిలర్లు పోలా శ్రీను, చిన ఏసోబు, సురేష్, శంకర్, చందూ గౌడ్, మాచర్ల చిన ఏసోబు, బి నరసింహారావు, షేక్ సుభాని, కరిముల్లా, మస్తాన్, షేక్ యాసిన్, పార్టీ నాయకులు, పార్టీ నాయకులు, శ్రీలక్ష్మీచెన్నకేశవ ట్రస్టు బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, కంభంపాటి అనిల్ కుమార్, మారం వాసు, వెంకటేశ్వర్లు, యు వెంకటేశ్వర్లు, కెసిపి నారాయణ, శ్రీనివాసరెడ్డి, మహిళలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



గెలుపొందిన మహిళలతో క్లబ్ సభ్యులు

మాచర్ల: పట్టణంలోని 13వ వార్డులో శనివారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవ రావుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి బండి విజయలక్ష్మి రూ. 2000ల విలువైన వెండిగిన్నె, శివా జ్యూయలర్స్, రెండవ బహుమతి బచ్చు ధనలక్ష్మీ రూ. 1500ల విలువైన వెండిగిన్నె, బాబు జ్యూయలర్స్, తృతీయ బహుమతి శీలం వెంకటలక్ష్మి రూ. 1000ల విలువైన వెండిగిన్నె మహాలక్ష్మి జ్యూయలర్స్‌లు బహుమతులుగా న్యాయనిర్ణేత విజయలక్ష్మి పండిట్ చేతుల మీదుగా అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న 100 మంది మహిళకు కన్సలేషన్ బహుమతులు అందజేశారు. దాతలు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, విడేల డెంటల్ క్లీనిక్ వైద్యులు, సంధ్యా మ్యాచింగ్ వారు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చుండూరు వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ నాయకులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు మేడ వెంకట లక్ష్మి, సెక్రెటరీ పందిరి నరసింహారావు, కోశాధికారి ముప్పవరపు నాగార్జున, అర్జున్‌రావు పలువురు పాల్గొన్నారు.

సీసీరోడ్డు, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

దుర్గి: మండల పరిధిలోని కంచరగుంట గ్రామం ఎస్సీ కాలనీ పరిధిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. శనివారం స్థానిక ఎంపీటీసీ బొంత కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశానుసారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు రోడ్డు మార్గం, వాటర్ ట్యాంక్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని తెలియజేసినట్లు వివరించారు. సమస్యలు పరిష్కరించి గ్రామంలో అభివృద్ధి చర్యలకు సహకరించిన ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు చేయడడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాదాసు శ్రీరామమూర్తి, భాను, నాగేశ్వరరావు, మాదాసు కొండలు, మాదాసు శ్రీను, పంచాయితీ సెక్రెటరీ సాయి మణికంఠ, సూరి వెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్‌జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

మాచర్ల: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎన్‌జీఓ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎన్‌జీఓ ఉద్యోగ సంఘం నాయకులు తమ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలందించాలని కోరారు. ఎన్‌జీఓల అభ్యున్నతికి సహకారాన్ని అందించారు. ఇందుకు స్పందించిన రఘురామిరెడ్డి మాట్లాడుతూ అవకాశమున్న మేరకు ఉద్యోగుల అభివృద్ధి కోసం సహాయ సహకారాలందిస్తామన్నారు. కార్యక్రమంలో తాలూకా యూనియన్ అధ్యక్షుడు శ్రీగిరిరాజు నర్సింహ్మాబాబు, విజయ్‌శేఖర్‌తో పాటు యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పారిశుధ్ద్యపనులపై ప్రత్యేక దృష్టి

రెంటచింతల: గ్రామంలో పారిశుధ్ద్యపనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సర్పంచ్ సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య అన్నారు. శనివారం గ్రామంలోని పలు కాలనీల్లో ఆమె సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నంశెట్టి అంకమ్మరావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాస పరిసరాలను పరిశుభ్రమంగా ఉంచుకోవాలని దీంతో వ్యాధులు దరిచేరవని అన్నారు. ఇళ్లలో తాగిపడేసిన కొబ్బరి బొండాలు, వాహనాల పాతటైర్లు, నీటి తొట్లలలో నిల్వున్న నీరు, నివాసాల ముందున్న సైడ్ కాల్వలలోని మురుగును తొలిగించక పోయిన దోమలకు ఆవాసాలుగా మారతాయని దీంతో మనం వ్యాధుల పక్కనే కలిసి ఉన్నట్లు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నంశెట్టి అంకమ్మరావు మాట్లాడుతూ నివాస పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల నివారించడం జరుగుతుందని దీంతో విషజ్వరాలైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు దరిచేరవని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు సహకారంతో మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి నివారణ చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఖచ్చితంగా దోమ తెరలను వాడాలని..మెస్‌డోర్లు పెట్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ పూజల నాగేశ్వరరావు, సీతారామిరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ప్రమీల, విజయలక్ష్మి, సౌభాగ్యవతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

విజయపురిసౌత్: సుమారు 37 ఏళ్ళ క్రితం ఆడిపాడారు. ఆ తరువాత విడిపోయారు. సుదీర్ఘ జీవన ప్రయాణంలో విభిన్నదారుల్లో సాగి వివిధ వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణించారు. జీవితం యాంత్రికమైపోయింది. మనసులో ఏదో తెలియని వెలితి అందరిని పట్టి పీడించింది. మూలమేదో గుర్తించారు. ఒక్కసారి చిన్ననాటిస్నేహితులను కలుసుకోగలిగితే చాలు అనుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సుమారు 45 మంది చిరునామాలను సేకరించారు. 1985–86 బ్యాచ్‌లో పదవ తరగతి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం మరోసారి అదే పాఠశాలలో తిరిగి కలుసుకుని ఒకే వేదికపై చేరుకున్నారు. ఒక్కసారిగా అందరిలో ఉద్వేగం... అపురూపమైన ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పరస్పర పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఫోన్ నంబర్లు, చిరునామాలు సేకరించుకున్నారు. తమ ఉన్నతికి దోహదపడిన ఆనాటి గురువులను గుర్తు చేసుకున్నారు. అపురూపమైన జ్ఞాపకాలను తమ స్నేహబంధానికి గుర్తుగా గ్రూఫ్ ఫొటోలు దిగారు. అప్పట్లో వారికి విద్యనేర్పిన ఉపాధ్యాయులు గోపాలరావు, ఏసురత్నం, ప్రస్తుత పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, టీచర్ ఏసమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఆసోసియేషన్ ఏర్పాటు చేసి తమ వంతు సహకారం అందిచాలని నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి శ్రీను అడ్వకేట్, హైమావతి, పి నాగేశ్వరావు, హోమియో వైద్యుడు కాకర్ల వెంకటరమణ, కృష్ణమోహన్, జి శ్రీను, ఎస్ జనార్ధన్, ఇస్మాయిల్, రామకృష్ణ, శ్రీను, రవి, పద్మిని, పేరమ్మ, శైలజ, సత్యనారాయణ, సరసింహులు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మూతపడ్డ గ్రంథాలయం



విజయపురిసౌత్: స్థానిక శాఖా గ్రంథాలయం నిత్యం మూసి ఉంచడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వివిధ రకాల దినపత్రికలు, పుస్తకాలు చదివేందుకు నిత్యం గ్రంథాలయానికి వస్తుంటారు. గ్రంథాలయం మూసి ఉంచడంతో విద్యార్థులు, నిరుద్యోగులు, స్థానికులు గ్రంథాలయానికి వచ్చి తిరుగు ముఖం పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ సేవలు

కారెంపూడి: ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న వారికి అవసరమైన లైఫ్ సర్టిఫికెట్లు వగైరా సేవలను స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ నాయక్ మాస్టారు ఉచితంగా అందిస్తున్నారని కారెంపూడి మండల పెన్షనర్స్ అసోషియేషన్ ప్రతినిధి కిల్లా చెన్నయ్య శనివారం తెలిపారు. పెన్షన్‌దారులు జెడ్పీ హైస్కూల్లో నాయక్ మాస్టార్‌ను కలిసి లైఫ్ సర్టిఫికెట్స్ సేవలు ఉచితంగా పొందవచ్చని చెన్నయ్య తెలిపారు.